# 'విల్కేస్ ల్యాండ్' ఏ ఖండానికి సంబంధించిన ప్రాంతం?

**డిసెంబర్ 22 తరువాయి..**

**వివరణాత్మక సమాధానాలతో (అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయుక్తం)**



**36. నది ఒడ్డున ఉన్న నగరాలకు సంబంధించి కింది జతలను పరిగణించండి.**

| నగరం | నది |
|---|---|
| 1. బుడాపెస్ట్ | మిసిసిపి |
| 2. బాసెల్ | రైన్ |
| 3. వియన్నా | డాన్యూబ్ |

**పైన పేర్కొన్న జతల్లో ఎన్ని సరిగ్గా సరిపోలాయి?**

ఎ) ఒక జత  బి) రెండు జతలు
సి) మూడు జతలు  డి) ఏదీ కాదు

**సమాధానం:** (బి) జత-1 తప్పుగా సరిపోలింది. జత-2, 3 సరిగ్గా సరిపోలాయి.

**వివరణ:**
- బుడాపెస్ట్ - డాన్యూబ్ నది ఒడ్డున ఉంది.
- బాసెల్ - రైన్ నది ఒడ్డున ఉంది.
- వియన్నా - డాన్యూబ్ నది ఒడ్డున ఉంది.

**37. భూమిపై అత్యంత దక్షిణాన గల క్రియాశీల అగ్ని పర్వతం అయిన మౌంట్ ఎరెబస్ (Mount Erebus) కింది వాటిలో ఏ ప్రదేశంలో ఉంది?**

ఎ) ఆక్లాండ్ ద్వీపం, న్యూజిలాండ్
బి) కెగారి ద్వీపం, ఆస్ట్రేలియా
సి) రాస్ ఐలాండ్ అంటార్కిటికా
డి) కిరిబాటి ద్వీపం  **సమాధానం: (సి)**

**వివరణ:** అంటార్కిటికాలోని రాస్ ద్వీపంలో ఉన్న మౌంట్ ఎరెబస్ భూమిపై అత్యంత దక్షిణాన గల క్రియాశీల అగ్నిపర్వతం.

**గమనిక:**
- ఎల్బ్రస్ పర్వతం (Mount Elbrus) రష్యా, ఐరోపాలో ఎత్తయిన పర్వతం. ఇది సముద్ర మట్టానికి 5,642 మీ (18,510 అడుగులు) ఎత్తులో ఉన్న ఒక నిద్రాణమైన అగ్నిపర్వతం. అలాగే ప్రపంచంలోని పదో అత్యంత ప్రముఖ శిఖరం. ఇది కాకసస్ పర్వతాల్లో ఎత్తయిన శిఖరం.

**38. దేశంలోని ఆనకట్టలకు సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**

1. ప్రపంచంలోనే అత్యధిక భారీ డ్యామ్‌లను కలిగి ఉన్నది భారతదేశం
2. దేశంలో అత్యధికంగా భారీ డ్యామ్‌లను కలిగి ఉన్నది మహారాష్ట్ర
3. ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ డ్యామ్ దేశంలోనే అత్యంత ఎత్తయిన డ్యామ్

**పై ఎన్ని స్టేట్‌మెంట్లు సరైనవి?**

ఎ) ఒకటి  బి) రెండు
సి) మూడు  డి) ఏదీ కాదు

**సమాధానం: (బి)**

**వివరణ:** ప్రకటన-1 సరైనది కాదు: దేశంలో 4,407 పెద్ద డ్యామ్‌లు ఉన్నాయి. చైనా (23,841), USA (9,263) తర్వాత ప్రపంచంలో మూడో అత్యధిక డ్యామ్‌లు ఉన్నాయి.

**ప్రకటన-2, 3 సరైనవి:** మహారాష్ట్రలో అత్యధికంగా పెద్ద డ్యామ్‌లు ఉన్నాయి. తర్వాత మధ్యప్రదేశ్, గుజరాత్‌లో ఉన్నాయి.
- ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ డ్యామ్ దేశంలోనే ఎత్తయిన డ్యామ్.

**39. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన నావిగేషన్ సరస్సు అయిన 'టిటికాకా' ఎక్కడ ఉంది?**

ఎ) పెటగోనియన్ పీఠభూమి
బి) రాఖీ పర్వతాలు
సి) కార్డిల్లెరా బ్లాంకా ల్యాండ్‌స్కేప్స్
డి) ఆండీస్ పర్వతాలు  **సమాధానం: (డి)**

**వివరణ:** వాతావరణ మార్పుల వల్ల టిటికాకా సరస్సు కుచించుకుపోతుందని నిపుణులు చెబుతున్నారు.
- టిటికాకా సరస్సు ఆండీస్ పర్వతాల్లో బొలీవియా, పెరూ సరిహద్దులో ఉన్న ఒక పెద్ద మంచినీటి సరస్సు.
- ఇది ప్రపంచంలో అత్యంత ఎత్తయిన నౌకాయాన సరస్సుగా పిలువబడుతుంది.

**40. ఇటీవల వార్తల్లో కనిపించిన 'టాంటాలమ్' గురించిన కింది ప్రకటనలను పరిగణించండి.**

1. ఇది పరమాణు సంఖ్య 73 కలిగిన అరుదైన లోహం
2. ఇది అధిక ద్రవీభవన స్థానం, తుప్పు నిరోధకత లక్షణాలను కలిగి ఉంటుంది

**పై స్టేట్‌మెంట్లలో సరైనది/సరైనవి?**

ఎ) 1  బి) 2
సి) 1, 2  డి) 1, 2 కాదు

**సమాధానం: (సి)**

**వివరణ:** రెండు స్టేట్‌మెంట్లు సరైనవి: టాంటాలమ్ పరమాణు సంఖ్య 73 కలిగిన అరుదైన లోహం. ఈ లోహం బూడిదరంగులో గట్టిగా, బరువైనదిగా, సాగే విధంగా ఉంటుంది. ఇది అధిక తుప్పు నిరోధకతను కూడా కలిగి ఉంటుంది. ఈ లోహం అధిక ద్రవీభవన స్థానం కలిగి ఉంటుంది.

**41. 'కంబాల రేసు' సంప్రదాయ గేదెల పందెం ఏ రాష్ట్రంలో జరుగుతుంది?**

ఎ) కర్ణాటక  బి) ఆంధ్రప్రదేశ్
C) కేరళ  డి) తమిళనాడు

**సమాధానం: ఎ**

**వివరణ:** 'కంబాల రేసు' అనేది సంప్రదాయ గేదెల పందెం. ఇది ప్రధానంగా కర్ణాటకలోని తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేకించి తుళు మాట్లాడే వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గమనించ వచ్చు. ఇటీవల బెంగళూరు వేదికగా కంబాల రేసులను నిర్వహించగా లక్షలాది మంది ప్రజలు వీక్షించారు. కంబాలపై గతంలో సుప్రీం కోర్టు నిషేధం విధించింది. అయితే కర్ణాటక ప్రభుత్వం రేసులను కొనసాగించేందుకు చట్టాన్ని సవరించింది.

యానిమల్ స్పోర్ట్స్- రాష్ట్రం
జల్లికట్టు - తమిళనాడు
కోడిపందాలు - ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, తమిళనాడు
బైల్ గాడీ షరియత్ - మహారాష్ట్ర
క్యామెల్ రేస్ - రాజస్థాన్
బుల్ బుల్ ఫైట్స్ - అసోం

**42. మహానదికి సంబంధించి కింది వాటిలో సరైనది?**

1. ఒడిశాలోని తూర్పు కనుమల్లో మహేంద్రగిరి కొండల్లో నది పుడుతుంది
2. నదికి ప్రాణహిత, పూర్ణ అనేవి ప్రధాన ఉపనదులు

**సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**

ఎ) 1  బి) 2
సి) 1, 2  డి) 1, 2 కాదు

**సమాధానం:** (డి) - రెండు స్టేట్‌మెంట్లు సరైనవి కావు.

**వివరణ:** మహానది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో అమర్‌కంటక్ పీఠభూమిలో ఉద్భవించి తూర్పునకు ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. మహానది నదీ వ్యవస్థ మొత్తం ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు, జార్ఖండ్ మహారాష్ట్రలోని కొన్ని భాగాలకు నీరందిస్తుంది.
- ఈ నది పొడవు 860 కిలోమీటర్లు. మహానది పరీవాహక ప్రాంతం 141.600 చ.కి.మీ. దీని ఉపనదుల్లో ఇబ్, మాండ్ హస్‌డో, జోంగ్, శివోనాథ్, టేల్ నదులు ప్రధానమైనవి. మహానదిపై సంబల్‌పూర్‌కు 15 కి.మీ దూరంలో ప్రపంచంలో అతి పొడవైన హిరాకుడ్ ఆనకట్టను నిర్మించారు.
- పాణహిత, పూర్ణ అనేవి గోదావరి నదికి ఉపనదులు.

**43. సట్లెజ్ నదికి సంబంధించి కింది వాటిలో సరైనది?**

1. ఈ నది టిబెట్‌లోని లాంగా సరస్సు నుంచి ఉద్భవించి పాకిస్థాన్‌లోని చీనాబ్ నదిలో కలుస్తుంది
2. ఉత్తరాఖండ్ హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది

సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

ఎ) 1  బి) 2
సి) 1, 2  డి) 1, 2 కాదు

**సమాధానం:** (ఎ) - స్టేట్‌మెంట్-1 సరైనది, స్టేట్‌మెంట్-2 సరైనది కాదు.

**వివరణ:** సట్లెజ్ నది సింధూ నదికి ఉపనది.
- ఇది నైరుతి టిబెట్‌లోని లాంగా సరస్సులో హిమాలయాల ఉత్తర వాలుపై 15,000 అడుగుల (4,600 మీటర్లు) ఎత్తులో ఉద్భవిస్తుంది.
- హిమాలయ కనుమల ద్వారా ప్రవహిస్తుంది. ఇది హిమాచల్ ప్రదేశ్‌లో ప్రవేశించి, పంజాబ్ రాష్ట్రంలో దాటుతుంది.
- ఇది హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రం గుండా ప్రవహిస్తుంది. ఉత్తరాఖండ్‌లో ప్రవహించదు.
- వేదకాలంలో సట్లెజ్ నది 'సుతుద్రి' గా పిలువబడింది.
- దీని మొత్తం పొడవు 1,550 కి.మీ అందులో 529 కి.మీ పాకిస్థాన్‌లో ఉంది.
- 1960 నాటి సింధు జలాల ఒప్పందం ప్రకారం సట్లెజ్ నది నుంచి భారత్‌కు నీటిని కేటాయించారు.
- సట్లెజ్‌పై 1,000 మెగావాట్ల భాక్రా డ్యామ్‌తో సహా అనేక ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయి.

**44. యమునా నదికి సంబంధించి కింది వాటిలో సరైనది ఏది?**

1. ఈ నది ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది
2. ఇది గంగా నదికి కుడి ఒడ్డున ఉన్న ఉపనది

సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

ఎ) 1  బి) 2
సి) 1, 2  డి) 1, 2 కాదు

**సమాధానం:** (బి) స్టేట్‌మెంట్-1 సరైనది కాదు, స్టేట్‌మెంట్-2 సరైనది

**వివరణ:** ఉత్తరాఖండ్‌లోని యమునోత్రి సమీపంలోని గ్రేట్ హిమాలయాల్లోని బందర్‌పంచ్ మాసిఫ్ వాలుపై యమునా నది ఉద్భవిస్తుంది.
- ఈ నది ఉత్తరాఖండ్ హిమాచల్ ప్రదేశ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ గుండా ప్రవహిస్తుంది.
- యమునా నదికి ముఖ్యమైన ఉపనదులు టన్స్, చంబల్, హిండన్, బెట్వాకెన్.
- యమునా నది గంగా నదికి కుడి ఒడ్డున ఉన్న ఉపనది.

**45. కింది జతలను పరిగణించండి.**

| తుఫాను పేరు | స్థానం |
|---|---|
| 1. టైఫూన్లు | పసిఫిక్ మహాసముద్రం |
| 2. విల్లీవిల్లీస్ | ఆస్ట్రేలియా |
| 3. హరికేన్లు | కరేబియన్ సముద్రం |
| 4. టోర్నడోస్ | పశ్చిమ ఆఫ్రికా |

**పై జతల్లో ఎన్ని సరిగ్గా సరిపోలాయి?**

ఎ) ఒకటి  బి) రెండు
సి) మూడు  డి) మొత్తం నాలుగు

**సమాధానం: (డి)**

**వివరణ:** సైక్లోన్ అనే పదం సైక్లోస్ అనే గ్రీకు పదం నుంచి ఉద్భవించింది. దీని అర్థం పాము చుట్ట.
- బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో ఉష్ణమండల తుఫానులు సముద్రంలో చుట్టబడిన సర్పాలుగా కనిపిస్తాయి. కాబట్టి వీటిని హెన్రీ పెడింగ్టన్ అలా పిలిచారు.
- గాలి ఉత్తరార్ధగోళంలో అపసవ్య దిశలో, దక్షిణార్ధగోళంలో సవ్యదిశలో లోపలికి తిరుగుతుంది.
- ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో తుఫానులకు అనేక పేర్లు ఉన్నాయి. వాటిని చైనా సముద్రం, పసిఫిక్ మహాసముద్రంలో టైఫూన్స్‌గా పిలుస్తారు. కరేబియన్ సముద్రం, అట్లాంటిక్ మహాసముద్రంలోని వెస్ట్ ఇండియన్ దీవుల్లో హరికేన్లు అని, పశ్చిమ ఆఫ్రికా, దక్షిణ USAలోని గినియా భూభాగాల్లో టోర్నడోలు అని, వాయవ్య ఆస్ట్రేలియాలో విల్లీ విల్లీస్, హిందూ మహాసముద్రంలో ఉష్ణమండల తుఫానులు అని పిలుస్తారు.

**46. విల్కేస్ ల్యాండ్ ప్రాంతం రహస్య ప్రకృతి దృశ్య ఆవిష్కరణ కారణంగా ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ ఖండానికి సంబంధించింది?**

ఎ) ఉత్తర అమెరికా  బి) యూరప్
సి) ఆఫ్రికా  డి) అంటార్కిటికా

**సమాధానం: (డి)**

**వివరణ:** శాస్త్రవేత్తలు అంటార్కిటిక్ మంచు కింద 'కాలంతో పాటూ గడ్డకట్టిన' ఒక రహస్య ప్రకృతి దృశ్యాన్ని కనుగొన్నారు.
- అంటార్కిటికా రహస్య ప్రకృతి దృశ్య చిత్రాన్ని రూపొందించడానికి శాస్త్రవేత్తలు రేడియో-ఎకో సౌండింగ్ డేటాతో కలిపి ఉపగ్రహ ఫొటోలను ఉపయోగించారు.
- ఇది హిందూ మహాసముద్రం సరిహద్దులో తూర్పు అంటార్కిటికాలోని విల్కేస్ ల్యాండ్ ప్రాంతంలో ఉంది. దాదాపు బెల్జియం లేదా U.S రాష్ట్రం మేరీల్యాండ్ అంతటి పరిమాణంలో విస్తరించి ఉంది.
- ఇది పురాతన నదులతో, కొండలు, లోయల విశాలమైన రహస్య ప్రకృతి దృశ్యం.
- ఈ ప్రాంతం 32,000 చదరపు కిలోమీటర్లు (12,000 చదరపు మైళ్లు) విస్తరించి ఉంది. ఇది ఒకప్పుడు చెట్లు, అడవులు, బహుశా జంతువులకు నిలయంగా ఉండేది.
- ఇది మిలియన్ల సంవత్సరాలుగా అంటార్కిటిక్ మంచు కింద 'కాలంతో పాటూ గడ్డకట్టిపోయింది'.

కె.భాస్కర్ గుప్తా
హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### సెంట్రల్ వేర్‌హౌసింగ్‌లో..

నవరత్న కంపెనీ సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 179
- **పోస్టులు:** మేనేజ్‌మెంట్ ట్రెయినీ (జనరల్/టెక్నికల్), అకౌంటెంట్, సూపరింటెండెంట్, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 14
- **వెబ్‌సైట్:** https://cwceportal.com

### జేఎన్ఏఆర్‌డీడీసీలో...

నాగ్‌పూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ డిజైన్ సెంటర్ (జేఎన్ఏఆర్‌డీడీసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** సెక్షన్ ఆఫీసర్, సైంటిఫిక్ అసిస్టెంట్, ల్యాబ్ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 17
- **వెబ్‌సైట్:** www.jnarddc.gov.in

### బీఐఎస్‌లో...

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 12
- **పోస్టులు:** మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, యంగ్ ప్రొఫెషనల్స్
- **అర్హతలు:** ఎంబీఏ, సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 17
- **వెబ్‌సైట్:** www.bis.gov.in

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- ఫిజిక్స్, జనరల్ స్టడీస్

కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ప్రపంచ తత్వశాస్త్ర దినోత్సవాన్ని ఏ తేదీన జరుపుకొంటారు?

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

**కరెంట్ అఫైర్స్**



1. 2024, నవంబర్‌లో ఐదు భారతీయ జిల్లాలో వాతావరణ ప్రమాద నిర్వహణ, కమ్యూనిటీ పునరుద్ధరణను బలోపేతం చేయడానికి యునిసెఫ్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏ బ్యాంక్ ప్రకటించింది?
   1) ఎస్బీఐ
   2) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు
   3) ఇండస్ బ్యాంకు
   4) బ్యాంక్ ఆఫ్ బరోడా
2. ఇంటర్నేషనల్ మైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
   1) నందన్ కుమార్ జా
   2) మిథాలిరాజ్  3) హర్షవర్ధన్
   4) నిపున్ కుమార్
3. టాటా పవర్ క్లీన్ ఎనర్జీ పవర్ ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయడానికి నిధుల ఏర్పాటు కోసం ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌తో ఒప్పందం కుదుర్చుకుంది?
   1) $ 2.25 బిలియన్
   2) $ 3.25 బిలియన్
   3) $ 4.25 బిలియన్
   4) $ 5.25 బిలియన్
4. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌లో అధికారికంగా 104వ సభ్య దేశంగా చేరిన దేశం?
   1) జార్జియా  2) అజర్‌బైజాన్
   3) టర్కీ  4) అమెరికా
5. ఆసియా అభివృద్ధి బ్యాంకు శ్రీలంక ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడంలో సాయం చేయడానికి ఎంత విలువైన పాలసీ ఆధారిత రుణాన్ని ఆమోదించింది?
   1) $ 100 మిలియన్
   2) $ 200 మిలియన్
   3) $ 300 మిలియన్
   4) $ 400 మిలియన్
6. గోవాలో జరిగిన 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా ప్రారంభ వేడుకలో నేషనల్ పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ ప్రసార భారతి ఏ ఓటీటీ ప్లాట్‌ఫాంను ప్రారంభించింది?
   1) ప్రిసమ్  2) విస్టాస్
   3) స్ట్రీమ్‌లైన్  4) వేవ్స్
7. 40 సంవత్సరాల్లో ఏ దేశం 2024లో మొదటి జాతీయ జనాభా గణనను నిర్వహించింది?
   1) ఇరాక్  2) ఇరాన్
   3) టర్కీ  4) సిరియా
8. ఇటీవల ఏ రెండు యూరోపియన్ దేశాల మధ్య టెలికాం కేబుల్ బ్రేక్ అయినట్లు నివేదించారు?
   1) ఫిన్లాండ్, జర్మనీ
   2) చైనా, జర్మనీ
   3) ఫిన్లాండ్, స్వీడన్
   4) స్వీడన్, డెన్మార్క్
9. జస్టిస్ డి. కృష్ణకుమార్ ఏ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు?
   1) అసోం  2) కేరళ
   3) మణిపూర్  4) మద్రాస్
10. ప్రాజెక్ట్ వీర్‌గాథ 4.0లో 36 రాష్ట్రాలు, యూటీల నుంచి 1.76 కోట్ల మంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ వీర్‌గాథ ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
    1) 2018  2) 2019
    3) 2020  4) 2021
11. బీహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియంలో జరిగిన 8వ మహిళల ఆసియా చాంపియన్స్ ట్రోఫీ 2024 హాకీలో ఏ దేశం గెలిచింది?
    1) చైనా  2) ఇండియా
    3) జపాన్  4) దక్షిణకొరియా
12. భారత్-జపాన్ జాయింట్ సర్వీసెస్ స్టాఫ్ డైలాగ్ ఏ ఎడిషన్ 2024, నవంబర్ 20న న్యూఢిల్లీలో ముగిసింది?
    1) 1st  2) 2nd  3) 3rd  4) 4th
13. 2025, ఏప్రిల్‌లో ప్రతిష్ఠాత్మకమైన ఖేలో ఇండియా యూత్ గేమ్స్, ఖేలో ఇండియా పారా గేమ్స్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
    1) తమిళనాడు  2) మహారాష్ట్ర
    3) బీహార్  4) కర్ణాటక
14. నిరోధక ఇన్‌ఫెక్షన్ల కోసం భారతదేశపు మొదటి స్వదేశీ యాంటీబయాటిక్ డ్రగ్ నాఫిత్రోమైసిన్‌ను ఎవరు ప్రారంభించారు?
    1) రాజ్‌నాథ్ సింగ్
    2) మన్‌సుఖ్ మాండవీయ
    3) నిర్మల
    4) డా. జితేంద్ర సింగ్
15. అమెరికా నిషేధాన్ని ఎత్తివేసిన తర్వాత ఉక్రెయిన్ 6 అమెరికన్ నిర్మిత క్షిపణులను ప్రయోగించిందని ఏ దేశం ఆరోపించింది?
    1) నార్తర్న్ రైల్వే జోన్
    2) ఈస్టర్న్ రైల్వే
    3) నార్త్‌ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే జోన్
    4) సౌత్ సెంట్రల్ రైల్వే జోన్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 1 | 3. 3 | 4. 4 |
| 5. 2 | 6. 4 | 7. 1 | 8. 1 |
| 9. 3 | 10. 4 | 11. 2 | 12. 2 |
| 13. 3 | 14. 4 | 15. 2 | |

1. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఎల్ బ్యాంకును తమ నో యువర్ కస్టమర్ లేదా కేవైసీ ఆదేశాలను ఉల్లంఘించినందుకు ఎంత జరిమానా చెల్లించాలని ఆదేశించింది?
   1) రూ.60.4 లక్షలు
   2) రూ.61.4 లక్షలు
   3) రూ.62.4 లక్షలు
   4) రూ.63.4 లక్షలు
2. గోవాలోని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో క్రియేటివ్ మైండ్స్ ఆఫ్ టుమారో ఏ ఎడిషన్ ప్రారంభించారు?
   1) 2nd  2) 3rd  3 ) 4th  4) 6th
3. FGIICL, FGILICL కింద జనరల్ గ్రూప్‌తో జాయింట్ వెంచర్ ద్వారా బీమా వ్యాపారంలోకి ప్రవేశించడానికి రిజర్వ్ బ్యాంక్ నుంచి ఏ బ్యాంకు ఆమోదం పొందింది?
   1) కెనరా బ్యాంకు
   2) పంజాబ్ నేషనల్ బ్యాంకు
   3) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
   4) ఇండస్ ఇండ్ బ్యాంకు
4. ఉబెర్ ఫ్లీట్ భాగస్వాముల కోసం ఏ బ్యాంకు తక్కువ ధర అనుకూలించిన వాహన రుణ ఉత్పత్తిని ప్రారంభించింది?
   1) పంజాబ్ నేషనల్ బ్యాంకు
   2) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
   3) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు
   4) ఐసీఐసీఐ బ్యాంకు
5. సరిహద్దు లావాదేవీల్లో స్థానిక కరెన్సీల వినియోగాన్ని ప్రోత్సహించడానికి 2024, నవంబర్ 21న సంతకం చేసిన అవగాహన ఒప్పందం ఏ రెండు దేశాల మధ్య జరిగింది?
   1) ఇండియా, నేపాల్
   2) ఇండియా, శ్రీలంక
   3) ఇండియా, భూటాన్
   4) ఇండియా, మాల్దీవులు
6. హర్యానా ప్రభుత్వం హర్యానా గుడ్ గవర్నెన్స్ అవార్డ్స్ స్కీమ్ 2024ను నోటిఫై చేసింది?
   1) Promote Excellence in Governance
   2) Boost Industrial growth in state
   3) Encourage Digital Initiatives
   4) Enhance Rural Development Programs
7. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూపీఐ 123 పే కోసం లావాదేవీ పరిమితిని రూ.5 వేల నుంచి ఎంతకు పెంచింది?
   1) రూ.10,000  2) రూ.12,000
   3) రూ.15,000  4) రూ.18,000
8. అసోచామ్ ఏ1 లీడర్‌షిప్ మీట్ 2024 ఏడో ఎడిషన్‌లో భారత మొదటి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా బ్యాంకును ఎవరు ప్రారంభించారు?
   1) మోదీ  2) ద్రౌపది ముర్ము
   3) జితేంద్రసింగ్  4) సుమన్ బెరి
9. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నవంబర్ 21న ఉత్కళ కేసరి డాక్టర్ హరేకృష్ణ మహతాబ్‌కు ఏ సందర్భంగా నివాళులర్పించారు?
   1) 100వ జయంతి
   2) 120వ జయంతి
   3) 125వ జయంతి
   4) 130వ జయంతి
10. ప్రపంచ తత్వశాస్త్ర దినోత్సవాన్ని ఏ తేదీన జరుపుకొంటారు?
    1) నవంబర్ 21  2) నవంబర్ 22
    3) నవంబర్ 23  4) నవంబర్ 24
11. అసోం ప్రభుత్వం ప్రకటించినట్లు కరీంగంజ్ జిల్లా నూతన పేరు ఏమిటి?
    1) శ్రీ భూమి  2) కరీంగంజ్ ప్రదేశ్
    3) బరాక్ విహార్  4) సువర్ణ ప్రదేశ్
12. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహుకు ఏ సంస్థ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది?
    1) యునైటెడ్ నేషన్స్
    2) ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు
    3) వరల్డ్ కోర్ట్ ఆఫ్ జస్టిస్
    4) ఇంటర్‌పోల్
13. ప్రపంచ మత్స్య దినోత్సవం 2024 ఏ రాష్ట్రం బెస్ట్ మెరైన్ స్టేట్ అవార్డును అందుకుంది?
    1) తమిళనాడు  2) కేరళ
    3) తెలంగాణ  4) ఏపీ
14. హమారా సంవిధాన్ హమారా సమ్మాన్ ప్రచారంలో మూడో ప్రాంతీయ కార్యక్రమం ఎక్కడ జరిగింది?
    1) కోల్‌కతా  2) గువాహటి
    3) పాట్నా  4) జైపూర్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 3 | 3. 3 | 4. 2 |
| 5. 4 | 6. 1 | 7. 1 | 8. 3 |
| 9. 3 | 10. 1 | 11. 1 | 12. 2 |
| 13. 2 | 14. 2 | | |

1. 2024 సంవత్సరానికి ఎఫ్ఏబీపీ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డుతో ఎవరిని సత్కరించారు?
   1) రఘురాం రాజన్
   2) అన్నులా ఖాన్
   3) గీతా గోపినాథ్
   4) డా.సౌమ్య స్వామినాథన్
2. ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూషన్స్ బ్యూరో బినోద్ కుమార్‌ను ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్ పదవికి సిఫారసు చేసింది?
   1) ఇండియన్ బ్యాంకు
   2) కెనరా బ్యాంకు
   3) పంజాబ్ నేషనల్ బ్యాంకు
   4) యూసీవో బ్యాంకు
3. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నవంబర్‌లో ఐసీఏ గ్లోబల్ కో ఆపరేటివ్ కాన్ఫరెన్స్‌ను ఎవరు ప్రారంభించారు?
   1) మోదీ  2) అమిత్‌షా
   3) శివరాజ్ సింగ్  4) ద్రౌపది ముర్ము
4. ప్రముఖ రచయిత ఉపమన్యు చటర్జీ తన 'లోరెంజో సెర్చస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్' పుస్తకానికి ఏ అవార్డు అందుకున్నారు?
   1) జేసీబీ ప్రైజ్
   2) సాహిత్య అకాడమీ
   3) జ్ఞానపీఠ్ అవార్డు
   4) సారస్వతి సమ్మాన్
5. మైనారిటీల అభ్యున్నతి కోసం నవంబర్‌లో డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ గ్లోబల్ పీస్ అవార్డుతో ఏ భారతీయ వ్యక్తిని సత్కరించారు?
   1) మోదీ
   2) సోనమ్ వాంగ్‌చుక్
   3) రాహుల్ గాంధీ
   4) రజనీకాంత్
6. భారత వాతావరణ శాఖ ప్రకారం బంగాళాఖాతంలో ఫెంగల్ అనే సంభావ్య తుఫాను ఏర్పడింది. ఫెంగల్ తుఫాను పేరును సూచించిన దేశం?
   1) ఒమన్  2) ఇండియా
   3) బంగ్లాదేశ్  4) సౌదీ అరేబియా
7. భారత రాజ్యాంగ ప్రవేశికలో ఏ నిబంధనలను చేర్చడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది?
   1) లౌకిక, సమానత్వం
   2) గణతంత్ర, న్యాయ
   3) స్వేచ్ఛ, సమానత్వం
   4) సౌభ్రాతృత్వం, సార్వభౌమాధికారం
8. యమండు ఓర్సీ ఏ దేశానికి నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?
   1) పరాగ్వే  2) ఉరుగ్వే
   3) వెనెజులా  4) గయానా
9. దేశంలోని అధ్యాపకులను శక్తిమంతం చేయడానికి విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన వినూత్న డిజిటల్ ప్లాట్‌ఫాం పేరు?
   1) Tear app
   2) Teach now
   3) Learn smart
   4) Edu tech hub
10. నెక్ట్స్-జెన్ 5జీ టెక్నాలజీ కోసం రూ.28.46 కోట్ల టెస్టింగ్ సదుపాయాన్ని కవాచ్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని నిర్మించడానికి ఐఆర్ఐఎస్ఈటీతో ఏ ఐఐటీ సహకరిస్తుంది?
    1) ఐఐటీ బాంబే  2) ఐఐటీ చెన్నై
    3) ఐఐటీ కాన్పూర్  4) ఐఐటీ ఢిల్లీ
11. హిందూ మహాసముద్రంలో నీలి ఆర్థిక వ్యవస్థ పాత్రను నొక్కి చెప్పే వాయేజ్ శ్రీలంక 2024 సదస్సు ఎక్కడ జరిగింది?
    1) న్యూఢిల్లీ  2) మాలె
    3) ఢాకా  4) కొలంబో
12. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పాన్ 2.0కు ఆమోదం తెలిపింది. పాన్ 2.0 ప్రాజెక్ట్ కోసం ఎన్ని కోట్ల రూపాయలను కేటాయించారు?
    1) రూ.1435 కోట్లు
    2) రూ.1935 కోట్లు
    3) రూ.1035 కోట్లు
    4) రూ.2000 కోట్లు
13. ఎన్నో ఇండియా-టాంజానియా జాయింట్ డిఫెన్స్ కో ఆపరేషన్ కమిటీ సమావేశం గోవాలో జరిగింది?
    1) 5th  2) 6th  3) 3rd  4) 10th
14. 1950 తర్వాత మొదటిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్న రాష్ట్రం?
    1) మధ్యప్రదేశ్  2) తమిళనాడు
    3) తెలంగాణ  4) మహారాష్ట్ర

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 1 | 3. 1 | 4. 1 |
| 5. 1 | 6. 4 | 7. 1 | 8. 2 |
| 9. 1 | 10. 2 | 11. 4 | 12. 1 |
| 13. 3 | 14. 3 | | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

